ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 3 : ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనందున నిఘా వ్యవస్థ, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వైలెన్స్ స్టాటిస్టికల్ బృందాలు విధులు నిర్వహించాలని, ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. సువిధ యాప్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సింగిల్ విండో పద్ధతిలో సకాలంలో అనుమతులు జారీ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు, నోడల్ అధికారులు, వివిధ టీంల సభ్యులు పాల్గొన్నారు.

అభ్యర్థుల వ్యయ ఖర్చులపై జాగ్రత్తగా వ్యవహరించాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాకేశ్‌కుమార్

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 3 : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ ఖర్చులపై జగ్రత్తగా వ్యవహరించాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాకేశ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాల అధికారులతో అభ్యర్థుల వ్యయ ఖర్చులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్ రావు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

తొలిరోజు రెండు నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. ఈ నెల 30న పోలింగ్, వచ్చే నెల 3న కౌంటింగ్ జరుగనున్నది. కాగా శనివారం ఆలేరు, భువనగిరిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల తరపున నామినేషన్లు వేయనున్నారు.

అధికారుల ఏర్పాట్లు.. భారీ బందోబస్తు

నామినేషన్ల ప్రక్రియ కోసం ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆర్వో ఆఫీసుల్లో సీసీ కెమెరాలు అమర్చారు. భువనగిరి ఆర్డీఓ కార్యాలయం, ఆలేరు తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో టెంట్లు, బెంచీలు ఏర్పాటు చేశారు. అక్కడి నుంచే నామినేషన్ పత్రాలను తీసుకుంటున్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఎన్నికల అధికారులు నామపత్రాలు స్వీకరిస్తున్నారు. ఆయా పరిసర ప్రాంతాల్లోకి ఇతర వ్యక్తులను అనుమతించడం లేదు. నామినేషన్ దాఖలు చేసే వ్యక్తితోపాటు ఐదుగురికి మాత్రమే కార్యాలయంలోకి అనుమతిస్తున్నారు. ఇక పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఆర్ఓ ఆఫీసుల వద్ద 144సెక్షన్ అమలు చేస్తున్నారు. ఆ కార్యాలయానికి వెళ్లడానికి ముందు నుంచే రెండంచల చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే అనుమతిస్తున్నారు. ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు ఖాయం

- మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 3 : ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు ఖాయమని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. సమావేశంలో కౌన్సిలర్ గుండు మధు, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీత వెంకటేశం, గునిగంటి మల్లేశంగౌడ్, 13 వార్డు అధ్యక్షుడు వంగూరి పెంటయ్య, భువనగిరి నియోజకవర్గం యువజన విభాగం మాజీ అధ్యక్షుడు చింతకింది కిరణ్, నాయకులు బొక్క సత్తిరెడ్డి, జింకల యాదగిరి, దేవరకొండ ఆనంద్, చేనేత కార్మిక సంఘం డైరెక్టర్ గుండు ప్రవీణ్, మక్తాల పోచయ్య, బావండ్ల రాజు, రాజశేఖర్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వయం ఉపాధి కోర్సులకు దరఖాస్తులు

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 3 : మండలంలోని జలాల్‌పూర్‌లో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో ఇచ్చే స్వయం ఉపాధి శిక్షణ కోర్సులకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ డైరెక్టర్ లక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలల కాల పరిమితితో ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, సెల్‌ఫోన్ మెయింటేనెన్స్, హోమ్ అప్లైయన్స్ రిపేర్, డీటీపీ ప్రింట్, ట్యాలీ, కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎంబ్రాయిడరీలో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అర్హత గల వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, పాస్ ఫొటోలు, ఆధార్ కార్డుతో ఈనెల 15న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. వివరాలకు 9133908000, 9033908111 ,9133908222, 9948466111 లను సంప్రదించాలని కోరారు.

దుర్గామాత ఉత్సవ కమిటీ ఎన్నిక

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 3 : మండలంలోని వడాయిగూడెం గ్రామ బొడ్రాయిసెంటర్ దుర్గామాతా నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గుండు మనీశ్‌గౌడ్, అధ్యక్షుడిగా బబ్బూరి చిన్నసుమన్, ప్రధాన కార్యదర్శిగా నీల చిన్న ఆంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షులుగా వట్టిపల్లి రమేశ్‌గౌడ్, పబ్బాల సంజీవవంశరాజ్, నోముల నర్సింహయాదవ్, కోట చంద్రశేఖర్, కోల సందీప్‌గౌడ్, నోముల భానుయాదవ్, సలహాదారులుగా గుండు ముత్తయ్యగౌడ్, కళ్లెం కృష్ణగౌడ్, జక్కుల చంద్రయ్యయాదవ్, బబ్బూరి పోశెట్టిగౌడ్, ముద్దసాని వెంకటేశ్ గౌడ్, బబ్బూరి సురేశ్‌గౌడ్, నీల పోశెట్టిగౌడ్, సహాయ కార్యదర్శులు, కార్యదర్శులు, సభ్యులను ఎన్నుకున్నారు.

అభివృద్ధిని కాంక్షిస్తూ బీఆర్ఎస్‌లోకి వలసలు

- ప్రజలంతా అభివృద్ధి వైపే..
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరిన కాంగ్రెస్ నాయకులు

భువనగిరి అర్బన్, నవంబర్ 3 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిలో తాము భాగస్వాములు కావాలని వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఏఆర్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ మజర్ పాషాతో పాటు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడక ముందు భువనగిరి నియోజకవర్గం ఏ విధంగా ఉందో.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏ విధంగా అభివృద్ధి జరిగిందో కళ్లముందు కనబడుతుందన్నారు. అభివృద్ధికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ అందాయన్నారు. సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారుడు బీఆర్ఎస్ వెన్నంటి ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, మండలాధ్యక్షుడు జనగాం పాండు, జిల్లా నాయకుడు ఎడ్ల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అనంతారం నుంచి 100 మంది చేరిక

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 3 : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు సింగిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు 100మంది కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొబ్బల మీనారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పల్లెపాటి నరసింహ, పోల రాములు, ముడుపుల శ్రీధర్‌రెడ్డి, కొండ వెంకటేశ్, పల్లెపాటి నరేందర్, మచ్చ రమేశ్, పోల నవీన్, మచ్చ రాజు, మచ్చ సతయ్య, కొండం వసంత, కొంగల అండాలు, ఏడ్ల జంగమ్మ, పిడుగు యశోద ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, సర్పంచ్ చిందం మల్లికార్జున్, ఎంపీటీసీ సామల వెంకటేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు బొట్టు మల్లేశం, ర్యాకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ విట్టల్ రఘురామయ్య, మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాత, పొట్ట లావణ్య, యూత్ మండల ప్రధాన కార్యదర్శి పోల ప్రవీణ్‌కుమార్, చిందం హరిబాబు, చిగురుపల్లి సోమయ్య, ఒగ్గు శివకుమార్, గుమ్ముల మధు, పల్లెపాటి కొండల్, మధిర వినోద్, గుమ్ముల ప్రవీణ్, కొంగల వెంకటేశ్, రాంపల్లి అంజన్ కుమార్, బండిరాళ్ల బలరాం, తక్కల్లా అశోక్, సోమన రాజు, పల్లెపాటి అంజయ్య, ఏడ్ల నాగరాజు, రాంపల్లి అంజన్‌కుమార్, సురేందర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పోచంపల్లి మండలం నుంచి..

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన 10 మంది కాంగ్రెస్ కార్యకర్తలు భువనగిరిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో పట్నం గణేశ్, పట్నం నరేశ్, పట్నం శివ, మాకోలు హరిశంకర్, మాకోలు సుధీర్, పావిరాల బాలకృష్ణ ఉన్నారు. అదే విధంగా జిట్టా బాలకృష్ణారెడ్డి వర్గం గౌస్‌కొండ గ్రామ నాయకుడు గుర్రం శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో 40 మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి యాదగిరి, మాజీ సర్పంచ్ బండి కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నోముల మాధవ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

వలిగొండ, నవంబర్ 3 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కూతురు మన్వితారెడ్డి శుక్రవారం మండలంలోని సంగెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ముద్దాపురంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ పడమటి మమతానరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : వంకమామిడిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనిత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవీశ్రీశైలం గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు బొడిగె మల్లయ్య, మచ్చ యాదగిరి పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని భట్టుగూడెంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవి పురుషోత్తంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నిఖిల్, వేణు పాల్గొన్నారు.

వలిగొండ : సంగెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల కూతురు మన్వితారెడ్డి



వలిగొండ : వెల్వర్తిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీబీనగర్ : భట్టుగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు